P-01_Layout 2 06-Aug-26 03:14 AM Page 1

RNI NO.TELTEL/2022/83842

PRABHAT A GAMANAM

# ప్రభాత గమనం

తెలుగు దినపత్రిక

ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక

జర్నలిస్టుగా....ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలనుకుంటున్నారా ?

విలువలతో కూడిన జర్నలిస్టుగా... ఆత్మగౌరవంతో పాత్రికేయుడుగా సాగాలనుకుంటున్నారా...

ప్రభాత గమనం తెలుగు దినపత్రిక మీకు ఆహ్వానం పలుకుతుంది. ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన విలేకరులు వెంటనే సంప్రదించండి.


ఫోన్ : 7780470374

వరంగల్ | సంచిక 303 | సంపుటి 4 | గురువారం | 06-08-2026 | పేజీలు 4 | వెల 3/-

# 60 లక్షల ఓట్లు కట్..?

రానున్న ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ) ప్రక్రియ అత్యంత కీలక దశకు చేరుకుంది. ఈ ప్రక్రియ పూర్తయ్యే నాటికి రాష్ట్రంలో సుమారు 60 లక్షల వరకు ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించే అవకాశం ఉందన్న సమాచారం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ప్రాథమిక పరిశీలనలో నమోదైన చిరునామాల్లో అందుబాటులో లేని ఓటర్లు, మరణించిన వ్యక్తుల పేర్లు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదైన డూప్లికేట్ ఓట్లు, ఇతర రాష్ట్రాల్లో నివసిస్తూ తెలంగాణలోనూ ఓటు హక్కు కొనసాగిస్తున్న వారి వివరాలు పెద్ద సంఖ్యలో గుర్తించినట్లు తెలుస్తోంది. దీంతో రాష్ట్రంలో ఓటర్ల జాబితాలో భారీ ప్రక్షాళన జరిగే అవకాశాలపై ఉత్కంఠ నెలకొంది. అయితే ఈ సంఖ్యలపై ఇప్పటివరకు ఎన్నికల సంఘం నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు. క్షేత్రస్థాయి ధృవీకరణ, క్లెయిమ్ లు–అభ్యంతరాల పరిశీలన అనంతరం తుది జాబితా విడుదల కానుండటంతో అసలు ఎంతమంది పేర్లు తొలగిస్తారు, ఎంతమంది కొత్తగా చేరతారన్న అంశం ఆసక్తికరంగా మారింది. ఈ పరిణామం రానున్న ఎన్నికల రాజకీయ సమీకరణాలపై కూడా ప్రభావం చూపే అవకాశముందనే చర్చ సాగుతోంది.

—హైదరాబాద్ (ప్రభాత గమనం)



2

- ఓటర్ల జాబితాలో భారీ ప్రక్షాళనకు రంగం సిద్ధం
- 40 లక్షల మంది నమోదైన చిరునామాల్లో లేరన్న ప్రాథమిక గుర్తింపు..
- మరో 20 లక్షల డూప్లికేట్, మృతులు, ఇతర రాష్ట్రాల ఓట్లపై అనుమానాలు
- తుది జాబితా విడుదలకు ముందే రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ..
- ఎన్నికల సంఘం అధికారిక ప్రకటనపై అందరి దృష్టి

## 'సర్' ప్రక్రియతో ఓటర్ల జాబితాలో భారీ మార్పులకు అవకాశం




2

# డయల్ 112 ప్రారంభం

- పోలీస్,ఫైర్, అంబులెన్స్‌కు ఇక ఒక్కటే నంబర్
- సేవలను ప్రారంభించిన డీజీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్, ప్రభాతగమనం, ఆగస్టు 5:

తెలంగాణలో అత్యవసర సేవలను మరింత వేగవంతంగా, సమర్థవంతంగా ప్రజలకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం డయల్ 112 సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. హైదరాబాద్‌లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (టీజీఐసీసీ) నుంచి రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సీవీ ఆనంద్ బుధవారం ఈ సేవలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, ఇకపై రాష్ట్రంలో ఏ అత్యవసర పరిస్థితి ఎదురైనా ప్రజలు 112 నంబర్‌కు కాల్ చేస్తే తక్షణ స్పందన లభిస్తుందని తెలిపారు. పోలీస్, ఫైర్, అంబులెన్స్, న్యాయసాయం, వైద్యసాయం, సైబర్ నేరాల సహాయం తదితర మొత్తం 18 రకాల సేవలను ఒకే వేదికపై అందించనున్నట్లు వెల్లడించారు. ప్రజలు వివిధ విభాగాలకు వేర్వేరు నంబర్లకు ఫోన్ చేయాల్సిన అవసరం లేకుండా అన్ని అత్యవసర సేవలను ఒకే నంబర్‌తో సమన్వయం చేయనున్నట్లు చెప్పారు. డయల్ 112కు వచ్చిన ఏ కాల్‌నూ పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించరాదని స్పష్టం చేశారు. కాల్ వచ్చిన వెంటనే కాలర్ లొకేషన్‌ను గుర్తించే ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి అన్ని సేవలను నిరంతరం పర్యవేక్షిస్తూ అత్యవసర స్పందనను మరింత వేగవంతం చేస్తామని చెప్పారు.

# తెలంగాణకు అన్యాయం..!

- అనుమతించిన ప్రాజెక్టుల రద్దు దేశ చరిత్రలో ఎప్పుడైనా జరిగిందా?
- 18న జరగబోయే జీఆర్ ఎంబీ సమావేశం అజెండా పూర్తిగా ఏపీకి అనుకూలం
- ఏపీ వితండవాదాన్ని ఎందుకు ఖండించడంలేదు
- రేవంత్ తెలంగాణకు ద్రోహం చేసి గురుదక్షిణ చెల్లించుకుంటున్నారా?
- కేసీఆర్ సీఎంగా వుంటే ఈ ప్రతిపాదన వచ్చేదా?
- ఒక్క ప్రాజెక్టు తేలేకపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం..
- సమ్మక్క-సారలమ్మ ప్రాజెక్టును ఏపీ అడ్డుకుంటోంది.. ఇదీ రేవంత్ ప్రభుత్వ నిర్వాకం
- నిప్పులు చెరిగిన మాజీ మంత్రి హరీశ్ రావు

2



### ప్రొ. జయశంకర్ ఆశయాలు

# చిరస్మరణీయం


- జయంతి సందర్భంగా కేసీఆర్ నివాళి
- తెలంగాణ అస్తిత్వం మరోసారి సవాళ్లు ఎదుర్కొంటోందని వ్యాఖ్య

హైదరాబాద్, ప్రభాతగమనం, ఆగస్టు 5:

తెలంగాణ సిద్ధాంతకర్త, స్వయం పాలన స్వాప్నికుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జయశంకర్‌కు నివాళులు అర్పిస్తూ, రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. రాష్ట్ర సాధనే లక్ష్యంగా రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తున్న సమయంలో ప్రొఫెసర్ జయశంకర్ తనకు సలహాలు, సూచనలతో అండగా నిలిచారని కేసీఆర్ పేర్కొన్నారు. ఆయన సేవలను గుర్తిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం భూపాలపల్లి జిల్లాకు జయశంకర్ పేరును నామకరణం చేయడం తో పాటు పలు నిర్ణయాలు అమలు చేసిందని గుర్తుచేశారు. పదేళ్ల స్వయంపాలన అనంతరం తెలంగాణ అస్తిత్వం మరోసారి సవాళ్లను ఎదుర్కొంటోందని కేసీఆర్ వ్యాఖ్యానించారు.

# నేడు ఆచార్య జయశంకర్ జయంతి

హనుమకొండ, ప్రభాతగమనం, ఆగస్ట్ 5:




తెలంగాణ భావజాల వ్యాప్తికి, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని ధారపోసిన తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా టీవీఎస్ ఆధ్వర్యంలో గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో జయశంకర్ జయంతి సభ నిర్వహించనున్నారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ప్రొఫెసర్ హరగోపాల్, ఆత్మీయ అతిథులుగా ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఉద్యోగ సంఘ నాయకుడు దేవీప్రసాద్ తదితరులు హాజరుకానున్నారు.

# క్యుములోనింబస్ ప్రభావం

- భారీ వర్షాలు : వాతావరణశాఖ
- హైదరాబాద్ సహ 18 జిల్లాలకు ఎల్లో అలర్ట్



2


# ముత్తగూడెం టు కాకినాడ పోర్టు

- రేషన్ బియ్యం అక్రమ రవాణాపై పక్కా స్కెచ్
- పేదల బియ్యానికి రెక్కలు..
- ఖమ్మం నుంచి కాకినాడ పోర్టుకు దారి మళ్లింపు
- ఓ అధికారి, సంఘ నాయకుడి కనుసన్నల్లో రూ. లక్షల్లో దందా
- ప్రతి నెల క్వింటాళ్ల కొద్దీ కోత..
- కన్నెత్తి చూడని ఉన్నతాధికారులు

2


పేద ప్రజల ఆహార భద్రత కోసం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం ఖమ్మం జిల్లాలో అక్రమ రవాణాకు గురవుతోందన్న ఆరోపణలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఖమ్మం రూరల్ మండలంలోని ముత్తగూడెం డిసీఎంహెచ్ గోదాం నుంచి మూడు మండలాలకు సరఫరా కావాల్సిన బియ్యంలో ప్రతి నెల భారీగా కోత పెట్టి, లారీల ద్వారా నేరుగా కాకినాడ పోర్టుకు తరలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం వెనుక ఓ ప్రభుత్వ అధికారి, డీలర్ల సంఘానికి చెందిన ఓ కీలక నాయకుడు ఉన్నారన్న ప్రచారం స్థానికంగా జోరుగా సాగుతోంది. ప్రభుత్వ సబ్సిడీ బియ్యం పేదల చేతికి చేరకముందే అక్రమంగా దారి మళ్లుతుండగా, సంబంధిత ఉన్నతాధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముత్తగూడెం గోదాం కేంద్రంగా దందా?ఖమ్మం రూరల్ మండలంలోని ముత్తగూడెం డిసీఎంహెచ్ గోదాం నుంచి ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, చింతకాని మండలాల పరిధిలోని రేషన్ దుకాణాలకు ప్రతి నెల బియ్యం సరఫరా అవుతుంది. ఈ మూడు మండలాల్లో మొత్తం 43 రేషన్ దుకాణాలు, 29,479 రేషన్ కార్డులు ఉండగా, లక్ష మందికి పైగా లబ్ధిదారులు ఉన్నట్లు సమాచారం. వీరికి ప్రతి నెల సుమారు 55 వేల క్వింటాళ్లకు పైగా రేషన్ బియ్యం పంపిణీ కావాల్సి ఉంటుంది.

ఖమ్మం రూరల్,ఆగస్టు 5 (ప్రభాత గమనం ):



# తెలంగాణకు అన్యాయం..!

- అనుమతించిన ప్రాజెక్టుల రద్దు దేశ చరిత్రలో ఎప్పుడైనా జరిగిందా?
- 18న జరగబోయే జీఆర్ ఎంబీ సమావేశం అజెండా పూర్తిగా ఏపీకి అనుకూలం
- ఏపీ వితండవాదాన్ని ఎందుకు ఖండించడంలేదు
- రేవంత్ తెలంగాణకు ద్రోహం చేసి గురుదక్షిణ చెల్లించుకుంటున్నరా?
- కేసీఆర్ సీఎంగా వుంటే ఈ ప్రతిపాదన వచ్చేదా?
- ఒక్క ప్రాజెక్టు తేలేకపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం..
- ఏడు ప్రాజెక్టుల రద్దు ప్రతిపాదన అజెండాలో ఎట్లా చేర్చారు?
- సమ్మక్క-సారలమ్మ ప్రాజెక్టును ఏపీ అడ్డుకుంటోంది.. ఇదీ రేవంత్ ప్రభుత్వ నిర్వాకం
- నిప్పులు చెరిగిన మాజీ మంత్రి హరీశ్ రావు



## ఏడు ప్రాజెక్టుల అనుమతుల రద్దుకు కుట్ర : హరీశ్ రావు

హైదరాబాద్, ప్రభాతగమనం, ఆగస్ట్ 05:

ఈనెల 18న నిర్వహించనున్న గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) సమావేశ అజెండాలో తెలంగాణకు సంబంధించిన ఏడు సాగునీటి ప్రాజెక్టుల అనుమతుల పునఃస మీక్ష అంశాన్ని చేర్చడంపై బీఆ ర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం మౌనం చూస్తుంటే... జీఆర్ఎంబీ సమావేశం కేవలం ఏపీ ప్రయోజ నాల కోసమే జరుగుతోందా? అనే అనుమానం కలుగుతోం దని, ఎజెండా వచ్చి ఇన్ని రోజులు అవుతున్నా తె లంగాణ ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ సాధించుకున్న సాగు నీటి ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేయాల నే కుట్ర జరుగు తోందని ఆయన మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం, సీతారామ, సమ్మక్క సాగర్ (47 టీఎంసీలు) వంటి 7 కీలక ప్రాజెక్టులకు తెచ్చి న అనుమత లను రద్దు చేయాలని ఏపీ ప్రభు త్వం కోరడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ ప్రభుత్వం పంపిన ఈ ప్రతిపాదనలను జీఆర్ఎంబీ తన అజెండాలో చేర్చడంపై నిప్పు లు చెరిగారు. రాష్ట్ర నీటి ప్రయోజనాలను ఏపీకి తాకట్టు పెడుతుంటే సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌ నంగా ఉన్నారని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడికి 'గురుదక్షిణ' చెల్లించుకోవడానికే సీఎం నోరు మెదపడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఒక్క కొత్త ప్రాజెక్టుకు కూడా అనుమతులు తీసుకురాలేకపోయిందని, ఉన్న అనుమతులను కూడా పోగొట్టుకునేలా ప్రవర్తిస్తోందని విమర్శించారు. సమ్మక్క బ్యారేజీకి అనుమతులు ఇవ్వవద్దని ఏపీ చెబితే, దాన్ని బోర్డు అజెండాలో ఎలా పెడతారని ప్రశ్నించా రు. మల్లన్నసాగర్ కట్టొచ్చు కానీ సమ్మక్క బ్యారేజీ ఎందుకు వద్దంటున్నారని నిల దీశారు. కాళేశ్వరం అనుమతులు రద్దయితే సగం తెలంగాణకు తాగు, సాగునీరు దూరం అవుతుందని.. నీటి విషయంలో అన్యాయం జరిగితే తెలంగాణ ప్రజలు ఊరుకోరని హెచ్చరిం చారు. తెలంగాణ నీటి ప్రయోజనాలను ఏపీకి తాకట్టు పెట్టాలని చూస్తున్నారా? చంద్ర బాబు తెలంగాణకు ద్రోహం చేయాలని చూ స్తుంటే... రేవంత్ రెడ్డి రక్తం ఎందుకు మరగ డం లేదని ప్రశ్నించారు. చంద్రబాబు తెలంగా ణ ప్రాజెక్టులను తాను ఎప్పుడూ వ్యతిరేకించలేదని పదేపదే చెబుతారు. కానీ జీఆర్ఎంబీ ముందు పెట్టిన ఎజెండా చూస్తే అసలు నిజం ఏంటో అర్థమవుతుంది. కాళేశ్వరం, చౌటుప ల్లి హన్మంతరావు, చిన్న కాళేశ్వరం, చనాకా-కొరటా, మోదికుంట వాగు, కడెం గూడెం లిఫ్ట్, సీతారామ లిఫ్ట్ వంటి ప్రాజెక్టులకు ఇచ్చిన అను మతులను నిలిపివేయాలని, వాటిని పునఃసమీక్షించాలని ఏపీ కోరుతోంది. సమ్మక్క బ్యారేజీకి సంబంధించిన క్లియరెన్సులను కూడా నిలిపివేయాలని ఏపీ ప్రతిపాదిస్తోంది. కేసీఆర్ ప్రభుత్వం సాధించిన ఈ ఏడు ప్రాజెక్టుల అనుమతులను రివ్యూ చేయాలని ఏపీ కోరుతోంది. ఆ ప్రతిపాదనను జీఆర్ఎంబీ ఎజెండాలో చేర్చడం అత్యంత దుర్మార్గమైన విషయం. ఖమ్మం జిల్లాకు సీతారామ ప్రాజెక్టు నీళ్లు వస్తున్నాయంటే... కేసీఆర్ ప్రభుత్వం సాధించిన అనుమతుల వల్లే. ఇప్పుడు అదే సీతారామ ప్రాజెక్టు అనుమతులను రద్దు చేయాలని ఏపీ కోరుతోంది. తెలంగాణకు చెందిన ఏడు కీలక ప్రాజెక్టుల అను మతులను నిలిపివేయాలని ఏపీ ప్రతిపాదిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం ఏం చేస్తోంది? తెలంగాణ ఇంజనీర్లు ఏం చేస్తు న్నారు? ఇప్పటికే అనుమతులు సాధించిన ప్రాజెక్టుల అనుమ తులను రద్దు చేసే అధికారం ఎవరు ఇచ్చారు? తెలంగాణ కో సం ఉద్యమం చేసి, పోరాడి కేసీఆర్ ప్రభుత్వం 383 టీఎంసీల గోదావరి జలాలకు అనుమతులు సాధించింది. ఇప్పుడు ఆ అనుమతులను రద్దు చేసే పరిస్థితి ఎందుకు వచ్చింది? కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దాదాపు మూడేళ్లలో ఒక్క కొత్త ప్రాజెక్టుకు కూడా అనుమతి తీసుకురాలేదు. సమ్మక్క, పాలమూరు, వార్ధా ప్రాజెక్టుల డీపీఆర్‌లు రిటర్న్ వచ్చాయి. ఒక్క టీఎంసీ నీటికి కూడా కొత్తగా అనుమతి సాధించలేదు. పైగా బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన ఏడు ప్రాజెక్టుల అనుమ తులను రద్దు చేసే పరిస్థితి తీసుకొచ్చారు. తెలంగాణ భవిష్య త్తుతో ఆడుకుంటారా? నిద్రపోతున్నారా? ఎజెండాలో ఈ అంశాలు రావడమే దుర్మార్గమైన విషయమన్నారు. దేశ చరిత్రలో అనుమతులు వచ్చిన తర్వాత వాటిని రివ్యూ చేయడం, రద్దు చేయడం జరిగిన సందర్భాలు ఎక్కడైనా ఉన్నాయా? అని ప్రశ్నించారు. మరోవైపు సమ్మక్క బ్యారేజీకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వొద్దని ఏపీ కోరుతోంది. సమ్మక్కకు అనుమతి ఇస్తే పోలవరానికి నీళ్లు తగ్గుతాయని ఏపీ ఎజెండాలో పేర్కొంది .గోదావరిలో నీళ్లు పుష్కలంగా ఉన్నా యని చంద్రబాబు ప్రభుత్వమే చెబుతోంది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ద్వారా నల్లమల సాగర్‌కు నీళ్లు తీసుకెళ్తా మని చెబుతున్నారు. మరోవైపు తెలంగాణకు దక్కాల్సిన 968 టీఎంసీలలో భాగంగా సమ్మక్క ప్రాజెక్టు నిర్మిస్తామంటే ఏపీ అడ్డుకుంటోంది. సమ్మక్క సాగర్‌కు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటికే అనుమతులు సాధించిందని గుర్తుచేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే ఇలాంటి ఎజెండా జీఆర్ఎంబీ ముందుకు వచ్చేదా? అని ప్రశ్నించారు. ప్రెస్ మీట్ లో మాజీ మంత్రులు ఎల్ రమణ, ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, తాటికొండ రాజయ్య, ఎమ్మెల్సీ రవీందర్ రావు, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు




# తెలంగాణలో 60 లక్షల ఓట్లు కట్..?

- ఓటర్ల జాబితాలో భారీ ప్రక్షాళనకు రంగం సిద్ధం
- 'సర్' ప్రక్రియతో ఓటర్ల జాబితాలో భారీ మార్పులకు అవకాశం
- 40 లక్షల మంది నమోదైన చిరునామాల్లో లేరన్న ప్రాథమిక గుర్తింపు..
- మరో 20 లక్షల డూప్లికేట్, మృతులు, ఇతర రాష్ట్రాల ఓట్లపై అనుమానాలు
- తుది జాబితా విడుదలకు ముందే రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ..
- ఎన్నికల సంఘం అధికారిక ప్రకటనపై అందరి దృష్టి

హైదరాబాద్, ప్రభాత గమనం, ఆగస్టు 5:

తెలంగాణలో జరుగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ రాష్ట్ర రాజకీయాల్లో కీలక చర్చకు దారితీసింది. ఈ ప్రక్రియ పూర్తయ్యే నాటికి సుమారు 60 లక్షల వరకు ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించే అవకాశం ఉందన్న సమాచారం రాజకీయ పార్టీలతో పాటు ప్రజల్లోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రస్తుతం అధికార యంత్రాంగం నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి పరిశీల నలో నమోదవుతున్న అంశాలు ఈ అంచనాలకు కారణమవుతున్నాయి.

### చిరునామాల్లో అందుబాటులో లేని 40 లక్షల మంది ఓటర్లు

ప్రాథమిక పరిశీలనలో సుమారు 40 లక్షల మంది ఓటర్లు తమ ఓటరు జాబితాలో నమోదైన చిరునామాల్లో నివసించడం లేదని అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఇంటింటి తనిఖీల్లో చాలామంది ఉద్యోగాలు, ఉపాధి, విద్య లేదా ఇతర కారణాలతో వేరే ప్రాంతాలకు వెళ్లినట్లు తెలుస్తోంది. కొందరు శాశ్వతంగా ఇతర రాష్ట్రాలు లేదా విదేశాలకు వెళ్లినా, తమ ఓటరు వివరాలను మార్చుకోలేదని అధికారులు గుర్తించినట్లు సమాచారం.

### మరో 20 లక్షల ఓట్లపై అనుమానాలు

అధికారుల అంచనాల ప్రకారం మరణించిన వ్యక్తుల పేర్లు, ఒకే వ్యక్తికి రెండు లేదా మూడు చోట్ల నమోదైన ఓట్లు, ఇతర రాష్ట్రాల్లో ఓటు హక్కు కొనసాగిస్తూ తెలంగాణలో కూడా పేర్లు ఉన్న వారు కలిపి మరో 20 లక్షల వరకు ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. వీటిని క్షుణ్ణంగా పరిశీ లించి, ఎన్నికల నిబంధనల మేరకు తొలగించే ప్రక్రియ చేపట్టనున్నట్లు సమాచారం.

### ఎస్ఐఆర్ అంటే ఏమిటి..?

ఎస్ఐఆర్ (Special Intensive Revision) అనేది ఓటర్ల జాబితాను పూర్తిగా ప్రక్షాళన చేసే ప్రత్యేక ప్రక్రియ. ఇందులో ప్రతి ఓటరు వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులైన వారిని కొన సాగిస్తూ, అర్హత లేని వారి పేర్లను తొలగిస్తారు. అదే సమయంలో కొత్తగా అర్హత పొందిన ఓటర్లను జాబితాలో చేర్చే అవకాశమూ ఉంటుంది. దీని ద్వారా ఓటర్ల జాబితాను పారదర్శకంగా, తప్పుల్లే కుండా రూపొందించడమే ప్రధాన ఉద్దేశం.

### రాజకీయ పార్టీల్లో ఆందోళన

ఓటర్ల జాబితాలో భారీ మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉండటంతో రాజకీయ పార్టీలన్నీ అప్రమత్తమవుతున్నాయి. తమకు అనుకూలంగా ఉన్న ఓటర్ల పేర్లు పొరపాటున తొలగించకుండా ఉండేందుకు ప్రత్యేక బృందాలతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపడుతున్నాయి. అదే సమయంలో అర్హులైన ప్రతి ఓటరు పేరు తుది జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాయి.

### అధికారిక ప్రకటన కోసం ఎదురుచూపు

ప్రస్తుతం వెలువడుతున్న 60 లక్షల ఓట్ల తొలగింపు అంచనాలపై భారత ఎన్నికల సంఘం లేదా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు. క్షేత్రస్థాయి పరిశీలన, క్లెయిమ్‌లు—అభ్యంతరాల స్వీకరణ, వాటి పరిష్కారం పూర్తయిన తర్వాతే తుది ఓటర్ల జాబితా విడుదల కానుంది. అప్పుడే ఎంతమంది పేర్లు తొలగించబడ్డాయి, ఎంతమంది కొత్తగా చేరారు అనే అంశాలపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల జాబితా అత్యంత కీలకంగా మారింది. ఒకవైపు ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేయాలన్న ఎన్నికల సంఘం లక్ష్యం, మరోవైపు అర్హులైన ఓటర్ల హక్కులకు ఎలాంటి భంగం కలగకూడదన్న రాజకీయ పార్టీల డిమాండ్ల మధ్య ఈ ప్రక్రియ కొనసాగుతోంది. తుది ఓటర్ల జాబితా విడుదల వరకు ఈ అంశం రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన చర్చగా కొనసాగే అవకాశం కనిపిస్తోంది.

# గ్లోబల్ సమ్మిట్‌కు ఏర్పాట్లు చేయాలి

- అన్ని శాఖలు సమన్వయంతో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలి
- భారీ పెట్టుబడుల ఆకర్షణకు వేదికగా నిలవాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

హైదరాబాద్, ప్రభాతగమనం, ఆగస్ట్ 05:

డిసెంబర్‌లో నిర్వహించనున్న తెలంగాణ రైజింగ్-2026 గ్లోబల్ సమ్మిట్ విజయవంతం అయ్యేలా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికా రులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై సచివాల యంలో బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్-2047 లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించేం దుకు జాతీయ, అంతర్జాతీయ సంస్థల సహకారం అత్యంత అవసరమని అన్నారు. రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జీఎస్‌డీపీ) వృద్ధికి గ్లోబల్ సమ్మిట్ కీలక వేదికగా నిలుస్తుందన్నారు. ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. తెలంగాణను అభివృద్ధి, పెట్టుబడులు, పారిశ్రామిక వృద్ధి, మౌలిక సదుపాయాలు, నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణలు, ఉపాధి కల్పన, సంక్షేమం వంటి అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రస్థా నంలో నిలపాలనే లక్ష్యంతో ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్' అమలు చేస్తోందని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ భవన సముదాయాలను వినియోగించు కోవాలని సూచిం చారు. అలాగే మౌలిక సదుపాయాలను సకాలంలో సిద్ధం చేయాలని సంబంధిత శాఖలను ఆదేశిం చారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక అభివృద్ధిని మరింత వేగవంతం చేయడం, యువతకు నైపు ణ్యాభివృద్ధి అవకాశాలను విస్తరించడం, ఉపాధి కల్పనను పెంపొందించడం, డిజిటల్ సేవలను మరింత సమర్థవం తంగా అందించడం వంటి అంశాలపై సమావేశంలో అధి కారులు విస్తృతంగా చర్చించారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు, ఎక్స్-అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, టీజీఐఐసీ ఎండీ శశాంక, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ అజిత్ రెడ్డి, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

TELANGANA RISING GLOBAL SUMMIT

# క్యుములోనింబస్ ప్రభావం

- భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ
- హైదరాబాద్ సహ 18 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్, ప్రభాతగమనం :



క్యుమిలోనింబస్ మేఘాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తు న్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాబోయే మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశమున్నదని వెల్లడిం చింది. హైదరాబాద్ సహ 18 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ముఖ్యంగా కామారెడ్డి, మేడ్చల్-మలాజిగిరి, మెదక్, సంగారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని వెల్లడించింది. హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ఖమ్మం, కుమ్రం భీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, ములుగు, నల్లగొండ, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వికారాబాద్, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఎల్లోఅలర్ట్ జారీ అయ్యింది. ఈ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురువొచ్చు. కాగా, గడిచిన 24 గంటల్లో 4 మండలాల్లో 11.56 సెం. నుంచి 20.44 సెం. మధ్య వర్షపాతం నమోదైంది. 6.45 సెం. నుంచి 11.55 సెం. మధ్య 40 మండలాల్లో, 1.56 సెం. నుంచి 6.44 సెం. మధ్య 281 మండలాల్లో వర్షపాతం నమోదైనట్టు వాతావరణ కేంద్రం తెలిపింది. అత్యధికంగా కామారెడ్డి జిల్లా పిట్లంలో 14.11 సెంటీటర్ల వర్షపాతం నమోదైనట్టు పేర్కొంది.

# ముత్తగూడెం టు కాకినాడ పోర్టు

- రేషన్ బియ్యం అక్రమ రవాణాపై పక్కా స్కెచ్
- పేదల బియ్యానికి రెక్కలు.. ఖమ్మం నుంచి కాకినాడ పోర్టుకు దారి మళ్లింపు
- ఓ అధికారి, సంఘ నాయకుడి కనుసన్నల్లో రూ. లక్షల్లో దందా
- ప్రతి నెల క్వింటాళ్ల కొద్దీ కోత.. కన్నెత్తి చూడని ఉన్నతాధికారులు

ఖమ్మం రూరల్,ఆగస్టు 5 (ప్రభాత గమనం ):

ప్రభుత్వం పేద ప్రజల ఆకలి తీర్చడానికి పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం దారి మళ్లుతోంది. ఖమ్మం రూరల్ మండలంలోని ముత్తగూడెం కేంద్రంగా కాకినాడ పోర్టు వరకు ఈ 'అక్రమ బియ్యం దందా' మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. ఒక ప్రభుత్వ అధికారి, డీలర్ల సంఘంలోని ఓ ముఖ్య నాయకుడు చేతులు కలిపి ఈ ముఠాను నడిపిస్తున్నట్లు తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెంలోని డిసిఎమ్‌హెచ్ గోదాము నుంచి ప్రతి నెల మూడు మండలాలకు రేషన్ బియ్యం సరఫరా కావలసి ఉంటుంది.మొత్తం 43 రేషన్ దుకాణాలు, 29,479 రేషన్ కార్డులు ఉన్నాయి. లక్షకు పైగా ఉన్న లబ్ధిదారులకు నెలకు సుమారు 55 వేల క్వింటాళ్లకు పైగా బియ్యం చేరాల్సి ఉంది. తిరుమలాయపాలెం మండలం: సుమారు 4 వేల క్వింటాళ్లు.చింతకాని మండలం: సుమారు 4 వేల క్వింటాళ్లు.ప్రతి నెలా గోదాం నుంచి రేషన్ షాపులకు వెళ్లాల్సిన బియ్యంలో పెద్ద మొత్తంలో కోత విధిస్తున్నారు. లారీల్లో పంపించే సమయంలోనే అక్రమంగా రేషన్ బియ్యాన్ని పక్కదోవ పట్టించి, లారీల ద్వారా నేరుగా కాకినాడ పోర్టుకు తరలి స్తున్నారు. ఈ అక్రమ దందా అంతా తెలిసినా ఉన్నతాధి కారులు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం.అధికారుల అండదండలు, సంఘ నాయకుడి 'చక్రం తిప్పడం' వల్లే ఈ మాఫియా ఎలాంటి అడ్డంకులు లేకుండా సాగుతోందని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. పేదల నోటికాడి కూడును కాజేస్తున్న ఈ దందాపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



P-03_Layout 2 06-Aug-26 01:01 AM Page 1





## రంగాపురం గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక

కేసముద్రం, ఆగస్టు 5(ప్రభాత గమనం):

రంగాపురం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది. కమిటీ అధ్యక్షులుగా గిరగాని వీరభద్రం, ఉపాధ్యక్షులుగా చేగోని లక్ష్మీనారాయణ, కార్యదర్శిగా బొమ్మన శేఖర్, డైరెక్టర్లుగా రావుల యాకన్న, వేముల నవీన్, మొగాలాగాని ఏకాంబరం , గిరగానీ సురేష్, మొగలిగాని వెంకన్న , గిరగాని సుధీర్ సభ్యులుగా చేగోని సుధాకర్, బొల్లపల్లి బిక్షపతి, రేసు అయిలయ్య, గిరగానీ పెద్ద మల్లేశం, గిరగాని సంపత్, బలగాని ఉపేందర్ , కందునూరి లింగయ్య, గిరగాని చిన్న మల్లేశం, వేముల పాపయ్య, రేసు వెంకన్న, కందునూరి మహేష్ లను ఎన్నుకున్నారు.

## మోకు దెబ్బ డివిజన్ అధ్యక్షుడిగా వడ్లకొండ సుధాకర్ గౌడ్

కేసముద్రం, ఆగస్టు 5(ప్రభాత గమనం):

కేసముద్రం మండలం కాట్రపల్లి కి చెందిన సమాజ సేవకులు, వడ్లకొండ సుధాకర్ గౌడ్ కేసముద్రం డివిజన్ మోకు దెబ్బ అధ్యక్షులుగా మహబూబాద్ మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్ బుధవారం నియామక పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి గడ్డం సమ్మయ్య గౌడ్ పాల్గొన్నారు. సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ కేసముద్రం డివిజన్ అధ్యక్షులుగా నియమించి నందుకు జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సా గౌడ్ కి వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ కి కార్యదర్శి గడ్డం సమ్మయ్య గౌడ్ కి జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్ కి ప్రధాన కార్యదర్శి బూడిగే భద్ర సేనగౌడ్ కి గౌరవ సలహాదారులు గడ్డం విజయ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపారు .ఈ అవకాశం ఇచ్చిన నాకు గౌడ సంఘం బలోపేతం చేస్తానని ఐక్యత చాటుతానాన్ని కేసముద్రం డివిజన్లో అన్ని కమిటీల నిర్మాణం చేసి గౌడుల యొక్క సమస్యలు, యువకులకు విద్యలో ప్రోత్సహకం, అన్ని సమస్య లపైన నిరంతరం గా కొట్లాడుతూ బహుజన ఐక్యత చాటి సేవ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్, విగ్రహ కమిటీ అధ్యక్షులు జెరిపోతుల వెంకన్న గౌడ్, ఉప అధ్యక్షులు పెద్ది వెంకన్న గౌడ్, ఆర్గనైజేషన్ సెక్రెటరీ గండి వీరేందర్ గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి గడ్డం సమ్మయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిగే భద్రసేన గౌడ్,అధికార ప్రతినిధి లింగాల వీరభద్రం గౌడ్ పాల్గొన్నారు.



## విద్యుత్ ఎస్ఈగా దర్శన్ కుమార్

మహబూబాబాద్ ఆగస్టు 5(ప్రభాత గమనం):



మహబూబాబాద్ జిల్లా నూతన విద్యుత్ సూపరింటెండింగ్ ఇంజినీర్ (ఎస్ఈ)గా దర్శన్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. హనుమకొండలో టెక్నికల్ డీఈగా పనిచేసిన ఆయన పదోన్నతిపై మహబూబాబాద్ కు బదిలీ అయ్యారు. ఇక్కడ ఎస్ఈగా పనిచేసిన విజయేందర్ రెడ్డి బదిలీ కాగా, నూతన ఎస్ఈకు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్టీసీ కార్మికుల ఐక్యతే మన ఆయుధం

- "రిమూవల్" బెదిరింపులకు భయపడం
- ప్రభుత్వాన్నే రిమూవ్ చేసే శక్తి మాకుంది!
- నా పంచాయతీ రెడ్లు,వెలమలతోనే
- ఆర్టీసీ కార్మికులకు అన్నివేళలా అండగా ఉంటా
- టీఆర్పీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



మహేశ్వరం, ఆగస్టు 05(ప్రభాత గమనం):

మహేశ్వరం ఆర్టీసీ డిపోలో బీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దేవళ్ళ సమ్మయ్య అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహేశ్వరం డిపో నూతన బీసీ కమిటీ ఆవిర్భావ కార్యక్రమంలో టీఆర్పీ చీఫ్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ..మహేశ్వరం డిపోలోని బీసీ కార్మికులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ, కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ బృందం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీసీ రాజ్యాధికారం సాధించడమే లక్ష్యమని పేర్కొన్నారు. కార్మికులకు ఎలాంటి సమస్య వచ్చినా తీన్మార్ మల్లన్న తమ వెంటే ఉంటాడని స్పష్టం చేశారు.

**- ఆర్టీసీ బతకాలంటే ఐక్యతే ఏకైక మార్గం...**

గతంలో ఉన్న యూనియన్ల వైఫల్యం వల్ల ఆర్టీసీ అంటేనే కష్టం అనే స్థాయికి తీసుకువచ్చారని మల్లన్న ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ బతకాలంటే ఎలక్షన్లు లేదా అడుక్కోవడం ద్వారా సాధ్యం కాదని, కేవలం కార్మికుల ఐక్యత ద్వారానే సంస్థను కాపాడుకోగలమని ఆయన స్పష్టం చేశారు.

**- "రిమూవల్" అస్త్రాన్ని తిప్పికొడదాం...**

యాజమాన్యం కార్మికులను భయపెట్టడానికి వాడుతున్న "రిమూవల్" అనే పదాన్ని ఆర్టీసీ నుంచి శాశ్వతంగా తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. "కార్మికులను రిమూవ్ చేస్తారా? లేక మిమ్మల్ని సర్కార్ నుంచే రిమూవ్ చేయమంటారా?" అంటూ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కార్మికులను బానిసల్లా చూడాలని చూస్తే సహించేది లేదని, ఎదురు తిరిగే శక్తి తమకుందని హెచ్చరించారు.

**బీసీ అంటే "బిగ్ క్లాస్" - అందరినీ కలుపుకుని పోరాటం...**

బీసీ అంటే వెనకబడిన తరగతి కాదని, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు అందరూ కలిసిన ఒక "బిగ్ క్లాస్" అని మల్లన్న కొత్త నిర్వచనం ఇచ్చారు. ఒక పెద్దన్న పాత్రలో బీసీలు ఉండి, తమ సోదర కులాలకు ఆపద వస్తే అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఇది కేవలం ఒక కులానికి సంబంధించిన పోరాటం కాదని, అణచివేతపై చేస్తున్న యుద్ధమని పేర్కొన్నారు.

**- రిటైర్డ్ కార్మికుల కోసం అల్టిమేటం...**

రిటైర్డ్ కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వకుండా, పెన్షన్లు తగ్గిస్తూ ప్రభుత్వం వారి నోట్లో మట్టి కొడుతోందని మల్లన్న మండిపడ్డారు. వారం రోజుల్లోగా రిటైర్డ్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తానని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**- మహేశ్వరం నుంచే మార్పు మొదలు...**

మహేశ్వరం డిపో ఇకపై ఒక ఆదర్శవంతమైన బీసీ యూనియన్ డిపోగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడి కార్మికులపై ఎలాంటి ఒత్తిడి లేదా హింస జరిగినా తాను నేరుగా రంగంలోకి దిగుతానని,అవసరమైతే చట్టసభల్లో కూడా పోరాడుతానని హామీ ఇచ్చారు.

**- 2028 లక్ష్యం - బీసీల రాజ్యం...**

2028 నాటికి రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రిని, బీసీ ప్రభుత్వాన్ని తీసుకువస్తామని, అందులో ఆర్టీసీ కార్మికులను భాగస్వాములను చేస్తామని మల్లన్న ప్రకటించారు. తుమ్మ చెట్టు కింద జరిగిన ఈ పోరాటం రాష్ట్రమంతటా విస్తరిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మహేశ్వరం నూతన డిపో గౌరవ అధ్యక్షులుగా నియమితులైన ఇంద్రకంటి రాకేష్ గౌడ్ ను పరిచయం చేస్తూ, ఆయన ఎల్లవేళలా కార్మికులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. అనంతరం నూతన కమిటీని డిపో మేనేజర్‌కు పరిచయం చేశారు. నూతన కమిటీలో డిపో చైర్మన్‌గా జె. వెంకటేష్, అధ్యక్షుడిగా కె. మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా ఏ. వెంకటేశ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కృష్ణ గౌడ్, సలహాదారులుగా వి. నరసింహ, వి. జయేందర్, కోశాధికారిగా నియమితులైన ప్రతినిధితో పాటు ఇతర కమిటీ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియల్ ప్రధాన కార్యదర్శి పున్న హరి కిషన్,బహుజన్ వర్కర్ యూనియన్ చైర్మన్ సీహెచ్. సంపత్ ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షుడు సాజిద్ మహమ్మద్, ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్, గ్రేటర్ హైదరాబాద్ జోన్ గౌరవ అధ్యక్షులు టివిఆర్ ,తెలంగాణ రాజ్యాధికార పార్టీ మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజక్కా, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నర్సయ్య గౌడ్, రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్,కార్మిక విభాగం అధ్యక్షులు కె. శ్రీనివాస్,సహాయ కార్యదర్శి గిరిగాని భిక్షపతి గౌడ్, సౌభాగ్య, షాలిని తో పాటు మహేశ్వరం డిపోకు చెందిన ఆర్టీసీ కార్మికులు, బహుజన్ వర్కర్స్ యూనియన్ నాయకులు,తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యకర్తలు హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు.




## ముర్రుపాలే బిడ్డకు మొదటి టీకా..

- సీడీపీవో కమలాదేవి
- ఉప్పరపల్లి అంగన్ వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

కేసముద్రం, ఆగస్టు 5(ప్రభాత గమనం):

ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా అని సిడిపిఓ కమలాదేవి అన్నారు. బుధవారం కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయిన సిడిపిఓ కమలాదేవి ముర్రుపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా అని,ఇది సంపూర్ణ ఆహారమని,బిడ్డ పుట్టిన గంటలోపు వెంటనే తల్లి పాలు ఇవ్వడం ప్రారంభించాలని తెలిపారు.ఆరు నెలలు తల్లి పాలు ఇవ్వడం వల్ల వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. శిశివు ఆరోగ్యాంగా ఎదుగుతాడని, అలాగే తల్లి ఆరోగ్యానికి కూడ అనేక ప్రయోజనాలు కలుగుతాయన్నారు. అనంతరం గర్భిణీ మహిళలకు సీమంతం నిర్వహించారు.ఈ కార్యక్రమములో సూపెర్వైజర్ బి. జ్యోతి,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సర్పంచ్ సునీత కుమస్వామి,అంగన్వాడీ టీచర్లు యశోద,పి,పద్మ,ఎం.సరిత, బి. సునీత,ఆరోగ్య సిబ్బంది,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం పోషణ పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

మహబూబాబాద్, ఆగస్టు 5(ప్రభాత గమనం):

స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆదేశాల మేరకు పీఎం పోషణ జిల్లా స్థాయి స్టీరింగ్ కమ్ మానిటరింగ్ కమిటీ జిల్లా కలెక్టర్ చైర్మెన్ గా , జిల్లా విద్యాశాఖ అధికారి కన్వీనర్‌గా వ్యవహరిస్తుండగా, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు సభ్యులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా కమిటీ తొలి సమావేశం బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధ్యక్షతన జిల్లా కలెక్టరే ట్ కాన్ఫరెన్స్ హాలులో. నిర్వహించారు. ఈ సమావేశంలో పీఎం పోషణ పథకం అమలు, విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించడం, పరిశుభ్రత ప్రమాణాలు, వంటశాలల నిర్వహణ, ఎల్పీజీ వినియోగం, పోషకాహార ప్రమాణాల అమలు, నిధుల సక్రమ వినియోగం, ఆన్‌లైన్ ఎంఐఎస్ నమోదు, వంట కార్మికుల గౌరవ వేతనాల చెల్లింపులు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. జిల్లాలో పీఎం పోషణ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, సంబంధిత శాఖల సమన్వయంతో ప్రతి పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, పోషకాహారం అందేలా అన్ని శాఖలు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా రెవెన్యూ అధికారి, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి, జిల్లా పరిషత్ సీఈఓ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, జిల్లా ఎండిఎం సూపరింటెండెంట్ సి.హెచ్. శ్రీనివాస్ రావు, జిల్లా ఎండిఎం ఇన్‌చార్జి ఎం. గణేష్, డీఎస్‌వో అప్పారావు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



## పాఠశాల నూతన భవనం ప్రారంభం

కేసముద్రం, ఆగస్టు 5(ప్రభాత గమనం):

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మంగారి గుడి తండ ప్రాథమిక పాఠశాల రేకుల షెడ్డు లో ఉన్న పాఠశాలను 25 ఏళ్ల గా ఉన్న సమస్యను ప్రత్యేక చొరవ తీసుకొని అద్దె భవనం సమకూర్చి ప్రతినెల జిల్లా విద్యాశాఖనే అద్దె కట్టడం జరుగుతుందని విద్యాశాఖ అధికారి డీఈవో సత్యనారాయణమూర్తి చెప్పారు. ఈ సందర్భంగా డీఈవో బుధవారం రిబ్బన్ కట్ చేసి పాఠశాల నూతన భవనాన్ని ప్రారంభించి వారు మాట్లాడుతూ పిల్లలకు విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలు ఎదగాలని అదేవిధంగా ఉపాధ్యాయులకు విద్యా బోధన కు సహకరించి ఉపాధ్యాయులకు పేరు తేవాలని పేర్కొన్నారు. అనంతరం డీఈవో సత్యనారాయణమూర్తిని ఉపాధ్యాయుల సమక్షంలో శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ అప్పారావు, ఏ ఎం ఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ కాలేరు యాదగిరి, కాంప్లెక్స్ హెచ్ఎం చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, శ్రీశైలం,సంతోష్, మాజీ వార్డ్ మెంబర్ బాలు తదితరులు పాల్గొన్నారు.



# గార్ల మండలాన్ని మరిచిన ఆర్టీసీ అధికారులు

- బస్సులు లేక ప్రయాణికుల నరకయాతన
- ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు చొరవ చూపాలి
- తక్షణమే బస్సులు పునరుద్ధరించకపోతే ఆందోళనలు తప్పవు: అఖిలపక్ష హెచ్చరిక

గార్ల,ఆగస్టు 5 (ప్రభాత గమనం ):

జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగి ఏళ్లు గడుస్తున్నా.. సరిహద్దు మండలమైన గార్లకు మహబూబాబాద్ ఆర్టీసీ డిపో అధికారుల నుంచి తీవ్ర అలసత్వమే ఎదురవుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి మహబూబాబాద్ జిల్లాలో విలీనమైన గార్ల మండలానికి, ఇప్పటి వరకు జిల్లా కేంద్రాన్ని అనుసంధానిస్తూ ఒక్క మహబూబాబాద్ డిపో బస్సును కూడా కేటాయించకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం గార్ల మండల ప్రజలకు ఖమ్మం డిపోకు చెందిన బస్సులే ఏకైక దిక్కయ్యాయి. దశాబ్దాలుగా ఖమ్మం–మహబూబాబాద్ మార్గంలో నడిచే ఆ బస్సులపైనే స్థానికులు ప్రయాణాలు సాగిస్తున్నారు. గార్ల ప్రాంతం నుంచి ఆర్టీసీకి భారీగా టికెట్ ఆదాయం సమకూరుతున్నప్పటికీ, మహబూబాబాద్ డిపో అధికారులు మాత్రం ఈ మండలాన్ని పూర్తిగా విస్మరించడం విచారకరం.గతంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు అనేకమార్లు మహబూబాబాద్ డిపో అధికారులను కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ప్రతిసారీ "త్వరలోనే బస్సులు కేటాయిస్తాం" అని అధికారులు చెప్పిన తీపి కబుర్లు మాటలకే పరిమితమయ్యాయి తప్ప, ఆచరణలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు.గతంలో ఉన్న రైల్వే గేట్ల సమస్యలు ఇప్పుడు తొలగిపోయి, రహదారుల అనుసంధానం మెరుగైంది. రవాణాకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నప్పటికీ, మహబూబాబాద్ డిపో నుంచి గార్లకు సాధారణ, ఎక్స్‌ప్రెస్ లేదా నేరుగా హైదరాబాద్‌కు బస్సులు నడపడంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.గార్ల మండలం షెడ్యూల్డ్ ఏరియా (ఏజెన్సీ) పరిధిలోకి వస్తుంది. ఇక్కడి విద్యార్థులు, ఉద్యోగులు, రోగులు, వ్యాపారులు నిత్యం విద్యా, వైద్యం, ఉపాధి అవసరాల కోసం జిల్లా కేంద్రమైన మహబూబాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. సరిపడా బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు నిత్యం తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారు.గార్ల మండల రవాణా రంగాన్ని ప్రక్షాళన చేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉన్నతాధికారులు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.గార్ల మండల ప్రజల దశాబ్దాల రవాణా కష్టాలపై ప్రభుత్వం, టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం తక్షణమే స్పందించి న్యాయం చేయాలని, లేనిపక్షంలో వివిధ రాజకీయ పార్టీలు, అఖిలపక్షం ఆధ్వర్యంలో భవిష్యత్తులో బృహత్తర ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గార్ల మండల ప్రజల తరఫున సీనియర్ సోషల్ వర్కర్ కందునూరి ఈశ్వర్ లింగం అధికారులను హెచ్చరించారు.



P-04_Layout 2 06-Aug-26 01:09 AM Page 1





# గార్లలో వైభవంగా బోనాల ఉత్సవాలు

- వైభవంగా దండు ముత్యాలమ్మ, ఊరు ముత్యాలమ్మ ఉత్సవాలు
- పసుపు, కుంకుమ, సారెలతో అమ్మవార్లకు నైవేద్యాలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు



గార్ల, ఆగస్టు 5 (ప్రభాత గమనం):

గార్ల మండల కేంద్రంలో ఆరాధ్య దైవాలుగా వెలసిన దండు ముత్యాలమ్మ, ఊరు ముత్యాలమ్మ బోనాల ఉత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. అధిక శ్రావణ మాసంలో, అసలేరు కార్తె సందర్భంగా భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న అమ్మవార్ల దేవాలయాలలో కుమ్మరి, గౌడ, చాకలి సంఘాల ఆధ్వర్యంలో ఈ వేడుకలను కన్నులపండువగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ముందస్తుగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ పార్వతీ హతిరాం, ఉప సర్పంచ్ మహమ్మద్ జరీనాలు గౌడ, కుమ్మరి సంఘాల కులపెద్దలతో కలిసి గ్రామంలో ఊరేగింపుగా వెళ్లారు. గడి మైసమ్మ, గణాచారి బుచ్చమ్మ, శీతల పరమేశ్వరి, బొడ్రాయి, నాభిశిల గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనం సమర్పించి నైవేద్యాలు నివేదించారు. ఉదయం నుంచే అమ్మ వార్లకు బోనాలు సమర్పించేందుకు భక్తులు, మహిళలు భారీగా తరలిరావడంతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో సంతరించుకుంది. సంప్రదాయంగా కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో తొలి బోనాన్ని ఎత్తుకొని పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. డిజే, డప్పుచప్పుళ్లు, శివసత్తుల పూనకాలు, పోతురాజుల నృత్యాల నడుమ భక్తిపారవశ్యంతో సాగిన ఈ ఊరేగింపులో మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలతో పాల్గొన్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి పసుపు, కుంకుమ, చీర, సారెలతో పాటు నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ పార్వతీ హతిరామ్ నాయక్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో గ్రామస్తులకు ఎలాంటి వ్యాధులు సంభవించకుండా, పట్టణ ప్రజలంతా సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో వెలసిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ వేడుకల్లో ఇల్లందు పిఏసిఎస్ మాజీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, కాంగ్రెస్ యువజన నాయకులు షేక్ యాకుబ్ పాషా, మహమ్మద్ రహీమ్ ఖాన్, వార్డు సభ్యులు పూర్ణచందర్, సాయి నీలమ్మ, దీపిక, ఇమ్రాన్, శ్రీలక్ష్మి, రావూజి పాల్గొన్నారు. అలాగే కుమ్మరి కులస్తులు రవీందర్, నాగేశ్వరరావు, మల్లయ్య, కుమారస్వామి, హరి, మల్లేష్, రామారావు, మహేష్, తాళ్లూరి కొండలరావు, లక్ష్మి, లాలమ్మ, నాగమ్మ.. గౌడ కులస్తులు ఈశ్వర్ లింగం, తోడేటి శ్రీనివాస్, తాళ్లపెల్లి కృష్ణ, మంద రవి, తోడేటి విజయ రాముడు, దుర్గా రాము, సతీష్, మహేష్, కత్తి శివ, కొత్తకొండ కుమార్, తోడేటి కోటేష్, రాజు, రాజేష్‌లతో పాటు వేలాది మంది భక్తులు, చిన్నారులు పాల్గొన్నారు.

# వదినపై వేధింపులు

- మరిదిపై కేసు నమోదు చేసిన గార్ల పోలీసులు

గార్ల, ఆగస్టు 5 (ప్రభాత గమనం):



భర్త చనిపోయి ఒంటరిగా ఉంటున్న వదినపై వేధింపులకు పాల్పడుతున్న మరిదిపై కేసు నమోదు చేసినట్లు గార్ల సబ్ ఇన్స్పెక్టర్ సాయికుమార్ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గార్ల మండల పరిధిలోని చిన్న కిష్టాపురం (మంగలి తండా) గ్రామానికి చెందిన ఒక మహిళ భర్త కొంతకాలం క్రితం మరణించాడు. భర్త లేని లోటుతో ఒంటరిగా జీవిస్తున్న ఆమెను, ఆమె మరిది బానోతు వీరన్న నిరంతరం వేధింపులకు గురిచేస్తున్నాడు.ఈ క్రమంలోనే ఈ నెల 2వ తేదీ రాత్రి సుమారు 7 గంటల సమయంలో, ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని ఆసరాగా చేసుకుని వీరన్న ఇంట్లోకి చొరబడ్డాడు. "నేను నీకు అండగా ఉంటాను, నువ్వు నాకు కావాలి" అంటూ ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ తీవ్ర ఒత్తిళ్లకు గురిచేశాడు. బాధితురాలు భయపడి గట్టిగా కేకలు వేయడంతో, చుట్టుపక్కల వారు వస్తారనే భయంతో వీరన్న అక్కడి నుండి పారిపోయాడు.మరిది నుంచి వేధింపులు ఎక్కువ కావడంతో తాళలేకపోయిన బాధితురాలు బుధవారం గార్ల పోలీస్ స్టేషన్‌లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా నిందితుడు బానోతు వీరన్నపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ సాయికుమార్ వెల్లడించారు. మహిళలపై వేధింపులకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్ఐ హెచ్చరించారు.

## స్ఫూర్తి' ద్వారా విద్యార్థినుల్లో

# చైతన్యం పెంపొందించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వర్ధన్నపేట, ఆగస్టు 5 (ప్రభాత గమనం):




జిల్లాలో నిర్వహిస్తున్న 'స్ఫూర్తి' కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట గిరిజన బాలికల వసతి గృహాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి విద్యార్థినులతో ఆత్మీయంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమంలో రాజ్యాంగంలోని నాలుగో స్థంభంగా భావించే జర్నలిజం ప్రాముఖ్యతపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ విద్యార్థినుల విద్యాభ్యాసం, ఆరోగ్యం, వసతి సౌకర్యాలు, ఆహార నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసంపై కూడా దృష్టి సారించాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని సౌకర్యాలను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు, కృష్ణమోహన్ మాట్లాడుతూ విద్యార్థినులు భవిష్యత్తుపై స్పష్టమైన లక్ష్యాలు ఏర్పరుచుకొని స్వీయ చైతన్యంతో ముందుకు సాగాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి కోసం ప్రతిరోజూ వార్తా పత్రికలు చదివే అలవాటు పెంచుకోవాలని, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం వంట సామాగ్రి నిల్వలు పరిశీలించారు. వర్షాకాలం జాగ్రత్తంగా శుభ్రత పరిశుభ్రత పాటించాలని వార్డెన్ ను ఆదేశించారు. మధ్యాహ్న భోజనం పిల్లలతో కలిసి భోజనం చేశారు.. పిల్లలతో ముచ్చటించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, డిబీసీడీఓ పుష్పలత, డి టి డి ఓ నారాయణరెడ్డి, తహసిల్దార్ విజయ్ సాగర్,ఎంపీడీవో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల కట్టడికి అప్రమత్తతే ఆయుధం

- గార్ల, బయ్యారం సీఐ ఎల్. రవీందర్
- గార్ల డిగ్రీ కళాశాలలో 'సైబర్ జాగృతి దివస్'
- మోసపోతే '1930'కి కాల్ చేయాలని సూచన

గార్ల, ప్రభాతగమనం (ఆగస్టు 5):



ఆధునిక డిజిటల్ యుగంలో విచ్చలవిడిగా పెరుగుతున్న సైబర్ నేరాల కట్టడికి ప్రజల్లో అవగాహన, అప్రమత్తతే ప్రధాన ఆయుధాలని గార్ల బయ్యారం సీఐ ఎల్. రవీందర్ పిలుపునిచ్చారు.'సైబర్ జాగృతి దివస్'ను పురస్కరించుకుని "సురక్ష కా తిరంగా – సైబర్ స్వతంత్ర తెలంగాణ వైపు" అనే నినాదంతో బుధవారం మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్ క్రైమ్ నియంత్రణపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీఐ రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.సాంకేతిక పరిజ్ఞానం మానవ జీవితాన్ని ఎంతో సులభతరం చేసిందని, అయితే అదే సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ సైబర్ కేటుగాళ్లు అమాయకులను బురిడీ కొట్టిస్తున్నారని సీఐ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం యూపీఐ, నెట్ బ్యాంకింగ్, మొబైల్ వాలెట్లు, ఆన్లైన్ షాపింగ్ మరియు సోషల్ మీడియా వాడకం గణనీయంగా పెరగడంతో సైబర్ నేరగాళ్లకు అక్రమార్జనకు కొత్త మార్గాలు సులభమయ్యాయని తెలిపారు.ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న పలు రకాల సైబర్ మోసాల పట్ల విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.నకిలీ వెబ్సైట్లు, ఫేక్ యాప్‌లు, ఉద్యోగాలు మరియు అధిక లాభాల పేరిట పెట్టుబడి మోసాలు.డిజిటల్ అరెస్ట్' పేరిట బెదిరింపులకు పాల్పడి డబ్బులు గుంజడం.అపరిచిత క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయడం, యూపీఐ పిన్ ఎంటర్ చేయడం ద్వారా ఖాతాలు ఖాళీ చేయడం.బ్యాంకు ఖాతా వివరాలు, ఒటీపీ , యూపీఐ పిన్, టీపీఐఎన్ లేదా ఏటీఎం కార్డు సీవీవీ సంఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోకూడదని, అపరిచిత వ్యక్తులు పంపే వాట్సాప్,ఎస్ఎంఎస్ లింక్‌లను నొక్కవద్దని సీఐ స్పష్టం చేశారు.ఒకవేళ పొరపాటున సైబర్ నేరగాళ్ల బారినపడి డబ్బులు పోగొట్టుకుంటే.. ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే '1930' టోల్–ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ సేవలు 24 గంటలూ అందుబాటులో ఉంటాయని, ఎంత త్వరగా ఫిర్యాదు చేస్తే పోగొట్టుకున్న సొమ్మును రికవరీ చేసే అవకాశాలు అంత ఎక్కువగా ఉంటాయని వివరించారు. అనంతరం, సైబర్ నేరాల నిర్మూలనకు మరియు సమాజంలో అవగాహన పెంచేందుకు విద్యార్థుల చేత సీఐ రవీందర్ సైబర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గార్ల ఎస్సై సాయికుమార్, ఏఎస్ఐ వెంకట్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సోలార్ యూనిట్ల ఏర్పాటును

# వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..

వరంగల్, ఆగస్టు 5(ప్రభాత గమనం):

మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం కింద సోలార్ రూఫ్‌టాప్ యూనిట్ల ఏర్పాటును వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. బుధవారం రాయపర్తి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ యూనిట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. లబ్ధిదారుల ఇళ్లపై ఏర్పాటు చేసిన సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థలను సందర్శించి, పనుల పురోగతిపై తెలంగాణ రెడ్కో, విద్యుత్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మిగిలిన లబ్ధిదారుల ఇళ్లపై సోలార్ యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన మెటీరియల్‌ను వెంటనే అందుబాటులోకి తీసుకువచ్చి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా అర్హులైన గృహజ్యోతి వినియోగదారుల ఇళ్లపై 2 కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థను ఉచితంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా ప్రతి ఇంటికి నెలకు సుమారు 240 నుంచి 250 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, స్వీయ వినియోగం అనంతరం మిగిలిన విద్యుత్తును గ్రిడ్‌కు పంపించడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు. సోలార్ విద్యుత్ వినియోగం వల్ల విద్యుత్ బిల్లుల భారం తగ్గడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు, సంప్రదాయ ఇంధన వనరుల సంరక్షణకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. పోతిరెడ్డిపల్లి గ్రామాన్ని వరంగల్ జిల్లాలో ఆదర్శ మోడల్ సోలార్ విలేజ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, టీజీ రెడ్కో జిల్లా మేనేజర్ రాజేందర్, రాయపర్తి తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాసులు, టీజీ రెడ్కో ఫీల్డ్ ఆఫీసర్ నవీన్ కుమార్ యాదవ్, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, పోతిరెడ్డిపల్లి, కిస్టాపూర్ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



## కేసముద్రం కళాశాలల్లో

# విద్యార్థుల సంతకాల సేకరణ

- ముఖ్యమంత్రికి వినతి పంపిన బీజేపీ, బీజేవైఎం శ్రేణులు

కేసముద్రం, ఆగస్టు 5( ప్రభాత గమనం):

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువ మోర్చా పిలుపులో భాగంగా కేసముద్రం మండల కేంద్రంలో విస్తృత నిరసన కార్యక్రమాలు చేపట్టారు. బీజేవైఎం మండల అధ్యక్షుడు భూక్య విజయ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో విద్యార్థినీ విద్యార్థుల నుండి పెద్ద ఎత్తున సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి కేసముద్రం మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ మున్సిపల్ కన్వీనర్ బోగోజు నాగేశ్వర చారి, ముఖ్య అతిథులుగా హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల రాష్ట్రంలో విద్యావ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజుల బకాయి – బిజెపి లడాయి పేరిట సాగుతున్న ఈ పోరాటం ద్వారా ప్రభుత్వం ముందు పలు ప్రధాన డిమాండ్లను ఉంచారు.

**- ప్రధాన డిమాండ్లు:**

పేరుకుపోయిన రూ. 15,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి. టిఫికేట్ల విడుదల: ఫీజులు చెల్లించలేక కాలేజీల్లో నిలిచిపోయిన విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికేట్లను వెంటనే ఇప్పించి, వారి ఉన్నత చదువులకు, ఉద్యోగ అవకాశాలకు ఆటంకం కలగకుండా చూడాలి. ప్రతి విద్యాసంవత్సరంలో నిర్ణీత గడువులోపు ఫీజుల చెల్లింపులు జరిగేలా భవిష్యత్తు కోసం ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలి. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద, సామాన్య విద్యార్థులకు అత్యవసర ఆర్థిక సహాయాన్ని అందించాలి. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ,బిసి విద్యార్థుల విద్యా హక్కులను, భవిష్యత్తును కాపాడాలి. కళాశాలల్లో విద్యార్థుల నుండి సేకరించిన ఈ సంతకాల పత్రాలను, డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ముఖ్యమంత్రి కి తక్షణ చర్యల నిమిత్తం పంపినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బానోత్ రాము, బీజేవైఎం నాయకులు బానోత్ రమేష్, బానోత్ సురేందర్, ఏబీవీపీ నాయకులు మెంతుల రూపేష్, కీర్తి యువరాజ్, మల్లూరి రాహుల్ దేవ్ తదితరులు పాల్గొన్నారు.



# డిగ్రీ ప్రవేశాలకు మరో అవకాశం

- ప్రిన్సిపల్ డాక్టర్ డి రాజు

కేసముద్రం ఆగస్టు 5(ప్రభాత గమనం):

కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్య నభ్యసించేందు విద్యార్థులకు ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చిందని ప్రిన్సిపల్ డా.డి రాజు అన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థిని విద్యార్థులు ఉన్నత విద్య నభ్యసించేందు మంచి తరుణమని దీన్నీ విద్యార్థులు ఆగస్టు 6 నుండి 11 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కళాశాల దోస్త్ కోడ్: 2673 ద్వారా కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ పొందాలని కళాశాల ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు.

Printed, Published and Owned by PANDULA RAVICHANDER at .H NO 1-67/16/B/R NTR NAGAR COLONY KESAMUDRAM VILLEGE, MAHABUBABD, TELANGANA, 506101, Editor. P. Ravichander. email:www.prabhatagamanam.com * RNI NO.TELTEL/2022/83842* CELL : 7780470374